JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 280 30 శనివారం మే 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## మినిస్టర్ శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ కప్పు విజేతలు



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ లో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. నరెందర్ రెడ్డి మాట్లడుతూ కరీంనగర్ జిల్లాలోని యువతి యువకులను ప్రోత్సహించడం కోసం మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఇందులో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇందులో అండర్ 14 బాలికలు ,అండర్ 18 బాలికలు, అండర్ 14 బాలురు, అండర్ 18 బాలురు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 10000 ద్వితీయ బహుమతి 6000 రూపాయలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ నరేందర్ రెడ్డి అందించారు.

ఇందులో గెలుపొందిన విజేతలు అండర్ 18 బాయ్స్ విభాగంలో హర్ష ,హర్షిత్ లకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఒకరికి 5000 చొప్పున ఇద్దరికీ 10 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అలాగే అండర్ 18 విభాగంలో రన్నర్ గా నిలిచిన నాగచైతన్య విఘ్నేశ్వరులకు ఒక్కరికి మూడు వేల చొప్పున 6000 రూపాయల బహుమతిని అందజేశారు. అండర్ 14 బాలిక విభాగంలో విజేతలుగా నిలిచిన ఆద్య శ్రేష్టలకు ఒకరికి 5000 చొప్పున 10,000 రూపాయల బహుమతిని అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన నందిని అన్ను లకు ఒకరికి 3000 చొప్పున 6000 రూపాయల నగదును నరేందర్ రెడ్డి అందజేశారు. అలాగే అండర్ 14 బాలుర విభాగంలో విజేతలు నిలిచిన తేజస్ సిద్వికులకు ఒక్కరికి 5000 చొప్పున పదివేల రూపాయల నగదు నరేందర్ రెడ్డి అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన మణిధర్ శ్యామ్ ఒకరికి 3000 చొప్పున 6000 రూపాయల నగదును అందజేశారు. ఈ బ్యాడ్మింటన్ పోటీలలో ముందుగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా సెక్రెటరీ బండారి శేఖర్,.బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు యుగంధర్ ,రాధాకృష్ణ ,ప్రభాకర్ ,రాజిరెడ్డి కందుకూరి శంకర్ ,నరేష్ ,శివశంకర్, రాజేందర్ ,నాగరాజు ,రఘు. లక్ష్మణ చారి, శ్రవణ్. లక్ష్మణరావు తో పాటు బ్యాట్మెంటన్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. జనసైన్యం సిటి





## నగరపాలక సంస్థలో 50 కోట్ల పనులకు సింగిల్ టెండర్ రద్దు చేయాలి.

**జనసైన్యం సిటి**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆద్వర్యంలో 69 రకాల పనులకు కాంట్రాక్టర్ లు సిండికేట్ అయి సింగిల్ టెండర్ బ్రీడ్ వేసిందని రద్దు చేసి తిరిగి నూతన టెండర్ లను పిలవాలని కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ సుడ లో సింగిల్ టెండర్ పడితే దానిని రద్దు చేసిన కమిషనర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 50 కోట్ల అభివృద్ధి పనులకు 69 రకాల పనులకు సింగిల్ టెండర్ పడ్డప్పుడు ఎందుకు రద్దు చేయరని ప్రశ్నించారు. సూడలో ఒక పద్ధతి నగరపాలక సంస్థలో ఒక పద్ధత అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం చేసుకొని సింగిల్ టెండర్ వ్యవస్థను రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న 850 కోట్ల పనులకు కూడా కాంట్రాక్టర్ లు ఇదే పద్ధతిలో సిండికేట్ అయి సింగిల్ టెండర్ వేస్తారని దీని వలన ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతుందని అన్నారు. కాంట్రాక్టర్ సిండికేట్ వ్యవస్థను బద్దలు కొట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యుఐడీఎఫ్ నిధులు లో 66 డివిజన్ లల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ. 50 కోట్లు విడుదల చేస్తే. ఈ నిధులను అభివృద్ధి కోసం టెండర్లు నిబంధనలకు విరుద్ధంగా నగరపాలక సంస్థకు ఆదాయం తగ్గించడం కోసం కాంట్రాక్టర్లు సిండికేట్ అయి కేవలం సింగిల్ టెండర్ మాత్రమే దాఖలైనందున దానిని రద్దు చేయాలని, తక్షణమే తిరిగి టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో నగరంలో అభివృద్ధి కోసం యూఐడీఎఫ్ నిధులు రూ.50 కోట్లు విడుదలయ్యాయి. 87 పనుల కోసం టెండర్లు పిలవగా ఇందులో 69 పనులకు సింగిల్ టెండర్ దాఖలు కావడం అనేక అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. కాంట్రాక్టర్లందరు సిండికేట్ అయి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడానికి టెండర్ ప్రక్రియలో పోటీ లేకుండా చేశారనీ అన్నారు. 69 పనులకు సింగిల్ టెండర్ మాత్రమే బిడ్ వేయడం వెనుక ఉన్న కారణాలను పరిశీలించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. భారీ మొత్తంలో పనులకు కేవలం ఒక బిడ్ టెండర్ రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. టెండర్ ప్రక్రియలో పోటీ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉన్నదని అన్నారు. సాధారణంగా భారీ పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీపడే అవకాశం ఉండగా ఈసారి సింగిల్ టెండర్ బిడ్ వేయడం వెనక ఉన్న కారణాలపై కమిషనర్ సమగ్ర విశ్లేషణ చేయాలని డిమాండ్ చేశారు . టెండర్ నిబంధనల అమలు, అర్హత ప్రమాణాలు, బిడ్ ప్రక్రియ పారదర్శకతపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం వినియోగానికి సంబంధించిన అంశం కావడంతో పూర్తి వివరాలు ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో అధికారుల పాత్ర ఉన్నట్లు అనేక అనుమానాలు వస్తున్నాయి. అధికారుల పాత్రపై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వినతి పత్రం ఇచ్చిన వారిలో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల తంగెళ్ల కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కెమెరా బద్రినేత పాల్గొన్నారు.

## రసమయిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు



**జనసైన్యం సిటి**

మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగాల లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు. బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్న రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ నాయకులు అనవసర విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. రైతులు ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఇబ్బందులు పడుతున్నా, రుణమాఫీ అమలు కాకపోయినా, ఎన్నికల హామీలు నెరవేరకపోయినా వాటిపై సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నేతలపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే రసమయి బాలకిషన్‌ను విమర్శించే ముందు కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వం చేసిన పనులు ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

రసమయి బాలకిషన్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఎమ్మెల్యేగా ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిని విమర్శించడం ద్వారా కాంగ్రెస్ నాయకులు తమ అహంకారాన్ని మాత్రమే బయటపెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ప్రజలకు జవాబు చెప్పాలని, బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గట్టిగా నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు బెల్లం శ్రీధర్ (పెద్దన్న), తాళ్లపల్లి భీమయ్య, బిగుళ్ల మోహన్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దుంబాల రాజ మహేందర్ రెడ్డి, నరేష్ పటేల్, లక్ష్మారెడ్డి, మల్లేశం, శేఖర్ బాబు, శివ, సుదర్శన్, తిరుపతి, పరశురాములు, కత్తి నరసయ్య, బండారు రాములు, మహేష్, దొంతర వేణి ఓదెలు, కనగాల శంకర్, శ్రీనివాస్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అంగన్వాడీ బాట కార్యక్రమం



**జనసైన్యం సిటి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజె లో Sawaran sector Karkhanagadda.1, 2అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో నూతన విద్య సంవత్సరా నికి పిల్లల నమోదు మరియు స్వాగత కార్యక్రమం ఈ రోజు నిర్వహించుకుంటున్నాం అని అన్నారు. ఈ అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం లో ప్రీ స్కూల్ పిల్లలకి ప్రభుత్వం అందించే యూనిఫామ్స్ పంపిణీ చేయడం, అంగన్వాడి పరిధిలోని మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసుగల అర్హులైన పిల్లలందరినీ గుర్తించి కొత్తగా కేంద్రంలో నమోదు చేయడం. విద్యారంభ సర్టిఫికెట్లు పంపిణి అంగన్వాడీ కేంద్రాలలో ఐదు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు ప్రాథమిక విద్య పూర్తి చేసినట్లు ఒకటవ తరగతి ప్రవేశానికి స్కూల్ రెడీనెస్ కి ఉపయోగపడతాయి ఈ సర్టిఫికెట్ ఉపయోగపడుతుంది. అంగన్వాడీ కేంద్రాల శుభ్రతలో భాగంగా పిల్లలు సురక్షితమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవడానికి కేంద్రం లోపల బయట పరిసరాలను పూర్తిగా శుభ్రపరచాలి అని అన్నారు. మాట్లాడుతూ అంగన్వాడీ లో ఉండే పిల్లలు చాలా చురుకుగా ఉన్నారు అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు తన సపోర్ట్ ఎప్పుడు ఉంటుంది అని అన్నారు. మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ద చూపాలి మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోగ్యాంగా ఉంటుంది అని తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు. P H C లాలో మహిళలు హెల్త్ check ups చేయించుకోవాలి, రక్తహీనత లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం చివరలో యూనిఫామ్ మరియు విద్యారంభ సెరిఫికెట్స్ పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ icds supervisor Rajeshwari, అంగన్వాడీ టీచర్స్ Naimunnisa Begam, k.Varalaxmi, Awh p Anithaమహిళలు పెద్ద సంఖ్య లో హాజరు అయినారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### బీఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్

**జనసైన్యం సిటి**



సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అనేక కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యం నెలల తరబడి, కొన్ని చోట్ల వారాల తరబడి నిల్వ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగడం, లారీల కొరత కారణంగా ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ధాన్యం తూకం మరియు తరుగు పేరుతో బస్తాకు 3 నుంచి 4 కిలోల వరకు కోత విధించడం రైతులకు అన్యాయమని పేర్కొన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం వర్షాలకు తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని, దీనివల్ల రైతులు మరింత నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అందువల్ల జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి అదనపు లారీలు, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళు మరియు తరలింపును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

## అనుమతుల్లేని 'ర్యాంక్ ఫోర్డ్ అకాడమీ'ని వెంటనే మూసివేయాలి



**జనసైన్యం సిటి**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుపుతున్న 'ర్యాంక్ ఫోర్డ్ అకాడమీ'ని వెంటనే మూసివేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రేకుర్తిలోని ర్యాంక్ ఫోర్డ్ అకాడమీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. అకాడమీల పేరుతో, కనీస ఇంటర్మీడియట్ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రకరకాల ఆఫర్ల పేరిట నమ్మిస్తూ, ఒక లాడ్జి కింద రూములను అద్దెకు తీసుకుని అడ్మిషన్ల ప్రక్రియ సాగిస్తున్నారని అన్నారు. అపార్ట్‌మెంట్లలో ఇలాంటి నకిలీ కళాశాలలు నడుస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్పందించి, జిల్లాలో అనుమతులు లేని ఇంటర్మీడియట్ కళాశాలలు, అకాడమీల పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. మోసపూరిత అడ్మిషన్లు చేస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అధికారులు ఇప్పటికీ స్పందించకపోతే అకాడమీల అకాడమీ పైన ఉద్యమాన్ని ఉద్రిక్తలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అసంపల్లి వినయ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, సన్నీ, రాకేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**

సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గణేష్ నగర్ ఆటో అడ్డా వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది .సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గణేష్ నగర్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పబ్లిక్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ... కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సిఐటియు గత 56 సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల, కనీస వేతనాల అమలు, కార్మిక చట్టాల పరిరక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం సిఐటియు చేపడుతున్న ఉద్యమాలను కొనియాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత వారం రోజుల నుండి పెట్రోల్, డీజిల్ , పై 7. రూపాయలు సిఎన్జి గ్యాస్ పై 4. రూపాయలు ధరలు పెంచి ఆటో కార్మికుల నడ్డి విరుస్తుందని విమర్శించారు, పెంచిన పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలు తగ్గించాలని అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ పై వ్యాట్ తగ్గించాలని కోరారు, పెరిగిన డీజిల్ ,పెట్రోల్ ,సిఎన్జి గ్యాస్ ధరలకు అనుగుణంగా ఆన్లైన్ రాపిడో సంస్థ ఆటోల కు కస్టమర్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, రాపిడో బైక్ రైడర్స్ నిబంధనలను విరుద్ధంగా వైట్ ప్లేట్ బైక్ రైడర్స్ ట్రిప్పులు చేయడం వల్ల ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, నిబంధన ప్రకారం బైకు రాపిడో బైక్ రైడర్ కు సంబంధించిన టూ వీలర్ కి టాక్సీ ప్లేట్ ఉండాలని దీనిపైన రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు ఆటో కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో ఫైనాన్స్ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో అడ్డా కార్యదర్శి దయ్యాల శ్రీనివాస్, షాబుద్దీన్ ,కనకయ్య ,బి రాజు, శ్రావణ్, శ్రీనివాసు ,కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**జనసైన్యం సిటి**

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి జన్మదినం సందర్భంగా సీనియర్ నాయకులు పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు, అనంతరం ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ , ఆల్ఫోర్స్ సంస్థల చైర్మన్ వుట్కూరి నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినిస్టర్ శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ కప్పు

















# మినిస్టర్ శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ కప్పు





















# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



## తన్మయికి జన్మదిన శుభాకాంక్షలు



## సాఫ్నిక విహాన్విికి జన్మదిన శుభాకాంక్షలు



## నరేందర్ సుమలత దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# పొగాకు దురలవాట్లతో పొగసూరుతున్న బతుకులు

## (31 మే "ప్రపంచ పొగాకు రహిత దినం" సందర్భంగా)




డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

సిగరెట్లు, బీడీలు, పైపులు, గుట్కాలు, నసెం పొడులు, జర్ధా, ఖైనీ, స్మోక్‌లెస్ టొబాకో లాంటి పలు రకాలైన పొగాకు ఉత్పత్తులు పలు ఆకర్షణీయ రూపాల్లో మనల్ని వశపరుచుకునే విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటికి తోడుగా పొగరాయుళ్లతో తిరిగే స్నేహితులు, బంధువులు కూడా సెకండ్ హాండ్ స్మోకర్స్‌గా తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. అవగాహనలేమి లేదా తెలిసి కూడా పొగాకు ఉత్పత్తుల వాడకంతో నిండు ప్రాణాలు ప్రమాదంలో పడడం, చివరికి వైద్య ఖర్చులకు కుటుంబాలు బజారున పడడం, ప్రాణాలు కూడా పోవడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా పొగాకు దురలవాటుతో సాలీనా 8.7 మిలియన్ల ప్రాణాలు పోతున్నాయని, అనేక మిలియన్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని గణాంక వివరాలు స్పష్టం చేస్తున్నాయి. పొగాకు రహిత సమాజ స్థాపన జరగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషి చేయడం సముచితంగా ఉన్నది.

**పొగాకు పరిశ్రమల అనైతిక ప్రచార విష వలయంలో పడొద్దు:**

1988లో ఐరాస – డబ్ల్యూహెచ్‌ఓ చొరవతో పొగాకు దురలవాటు దుష్ప్రభావాలను సామాన్య ప్రజలకు అవగాహన పర్చడంలో పాటు ఆ ఉత్పత్తుల మాయ వలలో పడకుండా హెచ్చరించడానికి ప్రతి ఏట 31 మే రోజున "ప్రపంచ పొగాకు రహిత దినం (వరల్డ్ నో టొబాకో డే)" లేదా "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం( ప్రపంచ ఆంటీ–టొబాకో డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2026 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్ – కౌంటరింగ్ నికోటిన్ అండ్ టొబాగో అడిక్షన్ (పొగాకు కంపెనీల విజ్ఞప్తుల గుట్టు విప్పడం – నికోటిన్, పొగాకు వ్యసనాల్ని వ్యతిరేకిద్దాం)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పొగాకు ఉత్పత్తులను తయారు చేసే కంపెనీలు వాడే ప్రమాదకర సువాసనలను వెదజల్లే పదార్థాలను వాడడం, మార్కెటింగ్ విధానాల్లో అనైతిక పద్ధతులు వాడడం, ఆకర్షణీయ ప్యాకేజీలను వాడడం, ప్రముఖులతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, ప్రమాదకర ఇతర పదార్థాలను వాడడం లాంటి పోకడలను వ్యతిరేకించడం జరుగుతున్నది. పొగాకు పరిశ్రమలు గుప్పించే ప్రకటనల విషవలయంలో చిక్కి 37 మిలియన్ల 13 – 15 ఏండ్ల పిల్లలు కూడా సతమతం అవుతున్నారు. పొగాకు, నికోటిన్ ఉత్పత్తుల పరిశ్రమలు దాదాపు 16,000 రకాల సువాసన కలిగిన రసాయన పదార్థాలను కలుపుతున్నట్లు తెలుస్తున్నది.

**భారతంలో పొగాకు ఉత్పత్తుల వాడకం – దుష్ప్రభావాలు:**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.3 బిలియన్ల ప్రజలు పొగాకు ఉత్పత్తుల దురలవాటుకు లోనైనారని, భారత్‌లో 15 ఏండ్ల పైబడిన 253 మిలియన్ల ప్రజలు (పురుషులు, మహిళలు) దురలవాటు గుప్పిట్లో చిక్కిపోయారని తెలుస్తున్నది. ప్రపంచ దేశాల్లో పొగాకు ఉత్పత్తులు వాడడంలో రెండవ స్థానంలో నిలుస్తున్న భారత్‌లో సెకండ్ హాండ్ స్మోకింగ్ కూడా అధికంగా ఉందని హెచ్చరిస్తున్నారు. పొగాకు దురలవాటు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే 80 శాతం వరకు ఉందని గమనించాలి. భారత్‌లో అత్యంత ప్రమాదకర ప్రజారోగ్య సమస్యల్లో పొగాకు దురలవాటు 5వ స్థానాన్ని ఆక్రమించింది. పొగాకు దురలవాటుతో 18 శాతం హృద్రోగ మరణాలు, 14 శాతం స్ట్రోక్‌లతో మరణాలు, 60 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్స్ మరణాలు నమోదు అవుతున్నాయి. పొగాకు వాడినపుడు విడుదల చేయబడే పొగలో వేల కొద్ది రసాయనాలు, 70 వరకు ప్రమాదకర రసాయనాలు విడుదల అవుతున్నాయని తెలుసుకోవాలి. పొగాకు దురలవాటు దీర్ఘకాలం కొనసాగితే ఊపిరితిత్తులు, నోరు, గొంతు, కాలేయం, మూత్ర పిండాలు, క్లోమం, గర్భాశయ, పెద్ద ప్రేగు క్యాన్సర్లకు దారి తీయడంతో పాటు ప్రాణాలను సహితం కోల్పోవడం జరుగుతోంది. పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఊపిరితిత్తులు, గుండె, మధుమేహం, టిబీ, కంటి జబ్బులు, స్ట్రోక్ లాంటి ప్రమాదకర వ్యాధులు కలుగుతాయని తెలుసుకోవాలి. గర్భవతులు పొగాకు వాడితే పిల్లల్లో తక్కువ బరువు, ముందస్తు ప్రసవాలు, శిశు అభివృద్ధి మందగించడం కూడా జరుగుతాయి. పొగాకులో ఉన్న నికోటిన్ ప్రభావంతో ప్రాణాంతక పరిస్థితులు వస్తాయి.

పొగాకు ఉత్పత్తుల దురలవాటును తగ్గించడానికి తగు నియమనిబంధనలు, ప్రమాదరక సువాసనలు ఇచ్చే పదార్థాల వినియోగాన్ని నిషేధించడం, నికోటిన్ ఉత్పత్తులను వాడకపోవడం లాంటి చర్యలను తీసుకోవాలని ప్రపంచ దేశాలకు డబ్ల్యూహెచ్‌ఓ సూచిస్తున్నది. పొగాకు ఉత్పత్తుల అనైతిక మార్కెటింగ్ సరళిని అడ్డుకోవడం, పన్నులను పెంచడం, పొగ రహిత వాతావరణాన్ని నెలకొల్పడం నిరంతరం జరగాలి. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పౌర సమాజం సమైక్యంగా కలిసి పోరాడితే పొగాకు రహిత సమాజ స్థాపన సుసాధ్యమని తెలుసుకోవాలి. ఆరోగ్యంగా జీవించడం ఓ మానవ హక్కు అని తెలుసుకొని, పొగాకు దురలవాట్లకు దూరం, సంపూర్ణ ఆరోగ్యకర సమాజానికి దగ్గరగా జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, పొగాకు రహిత సమాజాన్ని స్థాపించుకుందాం.

# ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు




పేద ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల నాయకుడు ఐటీ ఇండస్ట్రియల్ మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్న జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరం లోని కరీముల్లా షా దర్గా లో పూల చాదర్ సమర్పించి (దుఆ) ప్రార్ధన చేసి స్వీట్స్ పంపిణి చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమనికి అతిధులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ గవర్నమెంట్ విప్ ఎక్స్ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ విచ్చేసినారు అనంతరం తాజోద్దీన్ మాట్లాడుతు శ్రీధర్ బాబు ఆరోగ్యం తో మంచిగా చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపటలని మాలాంటీ సీనియర్ కార్యకర్తలకు నామినేట్ పోస్ట్ లు వచ్చే విధంగా కృషి చేయాలనీ తెలంగాణా లో కాంగ్రెస్ పార్టీ ని ఇంకా ఎంతో బలోపెతం చేసి రానున్న ఇంకో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్ ఎండీ కలిమోద్దీన్ లేయిాక్ ఖాద్రీ ఎండీ చాంద్ సుంకరి గణపతి రాజ్ కుమార్ జమీలోద్దీన్ షాహీన్నా హనీఫ్ అహ్మద్ బషీర్ అబ్దుల్ బారి షబానా మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ జాఫర్ అజీం ఫజల్ పాషా భాయ్ ఎండీ సలీం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేకే కమిటీతో 31న జరిగే ప్రత్యేక సమావేశంను విజయవంతం చేద్దాం

**జనసైన్యం సిటి**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి ఫలితంగానే కేకే కమిటీ ఏర్పాటైందని, నిజమైన ఉద్యమకారులను గుర్తించేందుకే తమ పోరాటమని ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ అన్నారు .ఈనెల 31వ తేదీన హైదరాబాద్‌లో బాసీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కేకే కమిటీ చైర్మన్ కేశవరావు, ఇతర సభ్యులతో ఉద్యమకారుల ఫోరం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండల కమిటీ బాధ్యులు, నియోజకవర్గ బాధ్యులు,అన్ని జిల్లాల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ బాధ్యులు హాజరై 'విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

"9 ఏళ్లుగా నిరంతర పోరాటం"గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యమకారులను గుర్తించేందుకు నిరంతర కార్యక్రమాలు చేపట్టామని, తెలంగాణ అమరవీరుల కుటుంబాలను, ఉద్యమంలో ఆర్థికంగా నష్టపోయిన వారిని, జైలు జీవితం గడిపిన వారిని, ఎఫ్ఐఆర్‌లు, బైండోవర్లకు గురైన వారిని, ఉద్యమం లో పని చేసిన వారిని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పోరాట చరిత్రను పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

"ఉద్యమకారుల జీవితాలతో ఆటలొద్దు" కమిటీ కాలయాపనతో ఉద్యమకారుల జీవితాలతో ఆటలాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. "తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు ఎవరివి, భోగాలు ఎవరివో ఒకసారి ఆలోచించుకోండి ఉద్యమకారులారా" జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ పునర్నిర్మాణం కోసం పని చేస్తూనే ఉంటామని,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ స్పష్టం చేశారు....



# యుద్ధం చేయాల్సిందే..!



మాటలు అందరికీ అర్థం అవుతాయి
మౌనానికి లోతైన అర్థం ఉంటుంది
మౌన భాషను అర్థం చేసుకున్న వారే..
అసలు సిసలైన నా వాళ్లు అవుతారు !
ఎవరి కోసం ఎదురుచూడకు..
నీ యుద్ధం నీవే చేయాలి
సుదీర్ఘ జీవన పోరాట క్షేత్రంలో..
ప్రత్యర్థి వర్గంలో అందరూ నీ వాళ్లే..
అర్జునుడు, కృష్ణుడు కూడా నువ్వే !
నేనేమిటో లోకానికి అసలే తెలియదు
వారికి తెలిసిందేమిటో అది నేను కాదు
నా గూర్చి తెలుసుకోవడం వారి పని కాదు
నువ్వేమిటో ఎవరికీ చెప్ప అవసరం లేదు !
విలువ, టైం విచిత్రమైన జంట..
విలువనిచ్చినోళ్లు నీకు టైం ఇవ్వరు
టైం ఇచ్చినోళ్లు నిన్ను పట్టించుకోరు
టైంకి విలువనిచ్చి ఎదగడం నేర్చుకో !
పెదవులపై గలగలల గంగా..
చేతుల నిండా తిరంగా జెండా..
గొంతులో జై హిందు నినాదాలు
చేతల్లో చైతన్య ప్రగతి కవాతులు
ఇదే కదా భారతమాత కోరికలు !

మధుపాళీ

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన బుర్ర హరీష్ గౌడ్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ పట్టణం లోని దుర్శేడ్ 4వ డివిజన్ వార్డ్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారి సహకారం తో దుర్శేడ్ డివిజన్ కి చెందిన పస్తం శేఖర్ 55,000/-, తాడిచర్ల రాజు 15,500/-, కు చెక్కులను చెక్కులను అందజేసారు. ఈ సందర్బంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడ్డవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. బాధితులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశిపాక మురళీ కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఐటీ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.మంత్రి మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రసాద్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి అంతగిరి బాలపోచయ్య నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న ,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మచ్చ రాజేశం ,వీరేశం, రజినీకాంత్ ,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు చల్ల నారాయణ ,మాజీ సర్పంచ్ లు యాదగిరి గౌడ్ పోతారాజు పర్శరాములు ,మాజీ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు రమేష్ ,యువజన సంఘాల అధ్యక్షులు వార్డ్ సభ్యులు రేగుల కార్తీక్ , మైనార్టీఅధ్యక్షులు జమాల్ ,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజుసంతోష్ , మాజీ ఎంపీటీసీ కిషోర్ తుమ్మంట రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# పొగాకు - ప్రపంచాన్ని కబళిస్తున్న మహమ్మారి



కత్తి జయలక్ష్మి

“ఒక్క దమ్ము.. వెయ్యి కన్నీళ్లు” - ఒక మాస్టారి ప్రయాణం

ప్రతి సంవత్సరం మే 31లిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ( WHO) "ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం" జరుపుతుంది. పొగాకు వల్ల వచ్చే క్యాన్సర్, గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, పొగాకు వాడకం మానేయాలని ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశం.




ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం: పొగాకు వల్ల ఏటా 80 లక్షల మంది చనిపోతున్నారు. అంటే రోజుకి 22,000 మంది. ఒక్క సిగరెట్ మనిషి ఆయుష్షులో 11 నిమిషాలు తగ్గిస్తుంది. భారతదేశంలో రోజూ 3500 మంది పొగాకు వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది రోజుకి 10 విమాన ప్రమాదాలతో సమానం.

చరిత్ర: 1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో, 1988 ఏప్రిల్ 7న ‘ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం’గా పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగదారులు 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరారు. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది.

ఇది తెలుసా? ‘ధూమపాన రహిత దినోత్సవం’ అనేది వేరు. దీనిని యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండవ బుధవారం నాడు జరుపుతారు. ఇది మొట్టమొదట 1984లో యాష్ బుధవారం నాడు మొదలైంది. ధూమపానం మానేయాలనుకునే వారికి సహాయం చేయడమే దీని ఉద్దేశం.

ప్రతి సంవత్సరం ఔనూ ఒక థీమ్ ప్రకటిస్తుంది. 2010 థీమ్ ‘బ్రేక్ ఫ్రీ’, 2011 థీమ్ ‘వదిలేసే సమయమొచ్చిందా?’ అని. 2009 ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పొగాకు వల్ల రోజూ 10 మందిలో ఒకరు చనిపోతున్నారు.

రమేష్ మాస్టారి కథ - మార్పు ఒకరితో మొదలవుతుంది

రమేష్ మాస్టారు. వయసు 48 సంవత్సరాలు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేటర్. దివ్యాంగ పిల్లల పాలిట దేవుడు. “సార్, మీరు నవ్వితే మా క్లాస్ అంతా వెలుగుతుంది” అని పిల్లలు ముద్దుగా చెప్పేవారు.

కానీ రమేష్‌కి అందరికీ తెలియని ఒక రహస్యం ఉంది. అతనికి 20 ఏళ్లుగా సిగరెట్ అలవాటు. రోజుకు 10 దాకా కాలుస్తాడు. “టెన్షన్ తగ్గడానికి బాబూ, క్లాస్ అయిపోయాక ఒక్కటి వేస్తే మైండ్ ఫ్రెష్” అని తనకు తానే సర్ది చెప్పుకునేవాడు. భార్య లక్ష్మి రోజూ పోట్లాడేది. “మీకు దగ్గు వస్తుంది, పిల్లల ముందు తాగొద్దు” అని బతిమాలేది. “నేను రోజూ వాకింగ్ చేస్తా, నాకేం కాదు లక్ష్మీ” అని నవ్వేసి తప్పించుకునేవాడు రమేష్.

మే 30, 2024. మరుసటి రోజు ‘ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం’. పిల్లలకు అవగాహన క్లాస్ చెప్పాలి. రమేష్ మాస్టారు ఇంటర్నెట్‌లో విషయాలు సేకరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఔనూ వెబ్‌సైట్‌లో ఒక లెక్క చూసి అతని గుండె ఆగినంత పనైంది.

“ప్రపంచంలో ప్రతి సంవత్సరం పొగాకు వల్ల 80 లక్షల మంది చనిపోతున్నారు. అది రోజుకి 22,000 మంది. ఒక్క సిగరెట్ మనిషి ఆయుష్షులో 11 నిమిషాలు తగ్గిస్తుంది.”

కాగితం, పెన్ను తీసుకున్నాడు. లెక్క వేశాడు. “20 ఏళ్లు ఐ 365 రోజులు ఐ 10 సిగరెట్లు = 73,000 సిగరెట్లు. 73,000 ఐ 11 నిమిషాలు = 8,03,000 నిమిషాలు. అంటే 558 రోజులు... దాదాపు 1.5 సంవత్సరాల నా జీవితాన్ని నేనే కాల్చుకున్నానా?” రమేష్ చేతులు వణికాయి.

అదే సమయంలో 7 ఏళ్ల కొడుకు చంటి పరిగెత్తుకుంటూ వచ్చాడు. “నాన్నా, మీ బట్టల నుండి స్మెల్ వస్తుంది. నాకు దగ్గు వస్తుంది. నేను పెద్దయ్యాక మీలాగే సిగరెట్ తాగనా నాన్నా?” అమాయకంగా అడిగాడు.

ఆ ప్రశ్న ఒక బాణంలా రమేష్ గుండెల్లో గుచ్చుకుంది. ఆ రాత్రి అతనికి నిద్ర పట్టలేదు. తన పిల్లల భవిష్యత్తు కళ్ల ముందు కనిపించింది.

మే 31, 2024 - ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం. రమేష్ మాస్టారు తరగతిలోకి అడుగుపెట్టాడు. నల్లబల్లపై పెద్ద అక్షరాలతో రాశాడు: “ఈరోజు నుండి నేను పొగాకు మానేస్తున్నాను. మీలో ఎవరు నాతో ఉంటారు?”

మొత్తం క్లాస్ లేచి నిలబడి చప్పట్లు కొట్టింది. “మాస్టారూ, మీరు మా రియల్ హీరో!” అని 5వ తరగతి శ్రావణి అరిచింది.

కానీ మాట ఇవ్వడం సులభం, నిలబెట్టుకోవడం కొండంత కష్టం. మొదటి 3 రోజులు నరకం చూపించాయి. తలనొప్పి, చిరాకు, నిద్ర పట్టకపోవడం, పదే పదే సిగరెట్ గుర్తుకు రావడం. 4వ రోజు సాయంత్రం, తట్టుకోలేక షాప్ దాకా వెళ్ళాడు. సిగరెట్ ప్యాకెట్ చేతిలోకి తీసుకున్నాడు. అంతలోనే చంటి మాటలు, “నాన్నా, నేను కూడా తాగనా?” చెవిలో మారుమ్రోగాయి. ప్యాకెట్‌ను అక్కడే పడేసి వెనక్కి వచ్చేశాడు.

అతని యుద్ధంలో కుటుంబం, పిల్లలు ఆయుధాలయ్యారు. భార్య లక్ష్మి టేబుల్ మీద ఎప్పుడూ సోంపు, లవంగాలు, పటికబెల్లం ఉంచేది. సిగరెట్ తాగాలనిపించినప్పుడల్లా సోంపు నమిలేవాడు. స్కూల్ పిల్లలు “చీశీ ాఎశీఎఅఅస్త్ర” అని పోస్టర్లు గీసి అతనికి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఎవీ గారు ఒక ఛాలెంజ్ విసిరారు: “రమేష్, నువ్వు 6 నెలలు సిగరెట్ ముట్టుకోకపోతే, నీ జీతంలో నేను ?1000 ఇంక్రిమెంట్ ఇస్తాను.”

కాలం గిర్రున తిరిగింది. 6 నెలల తర్వాత రమేష్ మాస్టారు పూర్తిగా మారిపోయారు. దగ్గు మాయమైంది. పొద్దున లేవగానే ఉత్సాహంగా అనిపించేది. చర్మం కాంతివంతంగా మారింది. నెలకు సిగరెట్లకు అయ్యే ?3000 మిగిలాయి. ఆ డబ్బుతో సంవత్సరం చివరికి కొడుక్కి కొత్త సైకిల్ కొనిచ్చాడు.

స్కూల్ ఆవరణలో ‘ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం’ సభ. రమేష్ మాస్టారు ముఖ్య అతిథి. మైక్ అందుకున్నాడు.

“ప్రియమైన తల్లిదండ్రులారా, పిల్లలూ! సరిగ్గా 2 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను నా జీవితంలో గొప్ప నిర్ణయం తీసుకున్నాను. పొగాకును వదిలేశాను. ఈ 730 రోజులలో నేను దాదాపు 7000 సిగరెట్లు తాగలేదు. లెక్క ప్రకారం, 53 రోజుల ఆయుష్షును నేను తిరిగి సంపాదించుకున్నాను. ?72,000 డబ్బు మిగిలింది. కానీ వీటన్నింటికంటే ముఖ్యం... నిన్న మా చంటిగాడు నన్ను గట్టిగా వాటేసుకుని ‘నాన్నా, నువ్వే నా సూపర్ హీరో’ అన్నాడు. ఆ మాట కోసం నేను వంద జన్మలు ఎత్తడానికైనా సిద్ధం.”

సభా ప్రాంగణం మొత్తం చప్పట్లతో మారుమ్రోగింది. చాలా మంది తల్లిదండ్రుల కళ్లలో నీళ్లు తిరిగాయి.

మాస్టారి చివరి సందేశం: “పొగాకు మీ శత్రువు కాదు, మీ పిల్లల భవిష్యత్తుకు శత్రువు. మీరు వెలిగించే ప్రతి సిగరెట్, మీ బిడ్డల కలలను కాలుస్తుంది. ఈరోజు నుండి ఒక్కటి తగ్గించండి. మీ బిడ్డ ‘నాన్న హీరో’ అనే మాట ముందు ఏ కిక్ అయినా దిగదుడుపే.”

మీకు సహాయం కావాలంటే: జాతీయ పొగాకు విడిచే టోల్ ఫ్రీ నంబర్ 1800-11-2356 కి కాల్ చేయండి. 24/7 తెలుగులో సలహా ఇస్తారు

ఈ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం రోజున ప్రతిజ్ఞ చేద్దాం: “Health is Wealth. Say NO to Tobacco, Say YES to Life” ??

# అమ్మ చరణధూళి బిడ్డలం



నీ పాద ధూళి పుప్పొడి రేణువులం మేము..!
నీ కరుణామృత సింధు తరంగములం మేము..!
నీ కరస్పర్శ సౌభాగ్యమున సవరం చేసి...
మలిన చిత్తాంబుజమున మణిదీపమై వెలుగు తల్లి..!
దేహమే దేవాలయమని వేదం గానమాడగా...
దేహాన్నే భారమని భావించి తిరుగుతున్నాం..!
అంతరాలయంలో కొలువైన దేవుణ్ణి మరచి...
అలంకారాల గర్భంలో ఆత్మను దాచుకున్నాం..!
ప్రేమయే పరమపదమని నీ పలుకులు పలికినా...
పగలనే పూజించి ద్వేషాన్ని హృదయంలో నిలిపుకున్నాం..!
కరుణయే కైలాసమని నీ చూపులు బోధించినా...
కఠినత్వపు శిలలతో మనసును ముసుగు చేసుకున్నాం..!
నీ దయా జలధార ఒక చుక్క తాకగానే...
ఎండిన ఆశల నేలలో ఆనంద మొగ్గలు తొడిగెను..!
నీ నామస్మరణ ఒకసారి పలికగానే...
అజ్ఞానాంధకార గుహలలో జ్ఞానసూర్యుడు ఉదయించెను..!
తల్లి...! నీ పాదసేవలో పర్యావరణ పరిరక్షణ పూజగా మారాలి..!
నీ ఆశీస్సులతో ఆరోగ్య జీవనం యోగంగా వికసించాలి..!

ప్రకృతి, ప్రాణం, పరమాత్మ – ఈ త్రివేణి సంగమమే జీవన సార్థకత అని చెప్పిన మంజుల పత్తిపాటి కలం భక్తి పుష్పాంజలి సమర్పించే.

మంజుల పత్తిపాటి

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ టిపిసిసి డెలిగేట్ శ్రీ కల్వకుంట్ల సుజిత్ రావు అదేశలమేరకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొడిమ్యాల దీపక్ రాజ్ , ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, సేవాదళ్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, దాసరి మోహన్, పిట్టల వెంకటేష్,కనుక దినేష్,బాస సాయన్న, లక్ష్మణ్, సాగర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# స్పిడ్ బాలు తయారు విదానం పట్ల అవగాహన



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామంలో శనివారం పాఠశాలలో సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు సీడ్ బాలు తయారు విధానం పైన అవగాహన కల్పించారు. భవిష్యత్తు తరాలకు ఎంతో ఆదర్శంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ తోట రమేష్ ,వార్డ్ మెంబర్ శ్రీనివాస్, సింగని మారుతి పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు నేర్పడం వల్ల పర్యావరణాన్ని భవిష్యత్తులో అభివృద్ధి చెందుతుందని భావిస్తూ ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో విధ్యర్డులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం



**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళి భాగంగా అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంను అంగన్వాడీ సెంటర్ లో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పిల్లలను అంగన్వాడీ కేంద్రముకు పంపించాలని ఆటపాటలతో విద్య అనేది నేర్పడం జరుగుతుందాని, గర్భవతులకు, బాలింతలకు,పిల్లలకు మంచి పౌష్టికాహారంను అందిస్తున్నారాని తెలిపారు, అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ చేసి పిల్లలకు యూనిఫామ్ పంపిణి చేసి 5ం ప్రైమరీకి వెళ్లే పిల్లలకు విద్యారంభం జుజజజు ధ్రువీకరణ పత్రం,అందజేశారు కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులుగారు, కనపర్తి చంద్రశేఖర్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్ సీడీపీఓ మేడం,గ్రామ పెద్దలు, గోనెల సంపత్, తిర్మలయ్య తల్లులు, టీచర్లు స్వరూప,రజిత తదితరులు పాల్గొన్నారు..

# పొగ ఆరోగ్యానికి సెగ



నేదునూరి కనకయ్య

పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ1987 నుండి నిర్వహిస్తుంది.

ఆరోగ్యమే మహా భాగ్యం అనేది మన పెద్దలు చెప్పిన మాట కాని నేటి ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి ఒత్తిడి క్షణకానందం కోసం అలవాటు చేసుకుంటున్న ధూమపాన వ్యసనం మనుషులను అకాల మృత్యువువైపు నడిపిస్తుంది . ప్రాణాంతక వ్యసనాలలో అగ్రస్థానంలో ఉన్నది పొగాకు.

ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కేవలం ఒక క్యాలెండర్ తేది కాదు ఇది మానవాళిని పట్టి పీడుస్తున్న మహమ్మారిపై యుద్ధ ప్రకటన.

**2026 థీమ్**

"ఈ సంవత్సరం ప్రాధాన్యత నికోటిన్ ఆకర్షణను బట్టబయలు చేయడం నీకోటీన్ మరియు పొగాకు వ్యసనాన్ని అడ్డుకోవడం" అనే నినాదంతో ముందుకు వస్తుంది. సాంప్రదాయ సిగరెట్లు బీడిలతో పాటు నేడు మార్కెట్లోకి వస్తున్న ఈ సిగరెట్లు ఫ్లేవర్స్ నికోటిన్ పౌచులు యువతను ఫ్యాషన్ పేరుతో తప్పుతోవ పట్టిస్తున్నాయి. హానికరమైన ధూమపానం నుండి యువతను రక్షించడం ఈ రోజు ఉద్దేశం.

**పొగాకు గుట్కా వినియోగం మరణాలు**

సిగరెట్లు బీడీలు గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వల్ల ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాదిమంది క్యాన్సర్ గుండె జబ్బులు మరియు ప్రాంతక వ్యాధులతో మరణిస్తున్నారని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రాణాంతక మరణాలను అరికట్టడం. యువత పొగాకు బారిన పడకుండా రక్షించడం. పొగాకు రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వాలు కృషి చేయడం. ప్రపంచపొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం

**ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు**

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రతిఏటా ప్రపంచ వ్యాప్తంగా 80 లక్షల మంది పైగా పొగాకువాడకం వల్ల మరణిస్తున్నారు. భారత దేశంలో15 ఏళ్లకు పై బడిన వయసు వారిలో 24.34 కోట్ల మంది పొగాకు వినియో గిస్తున్నారు. పురుషులు 19.41 కోట్లు మంది మహిళలు 4.93 కోట్లు మంది ఉన్నారు.10.2 కోట్ల మంది ధూమపానం చేస్తున్నారు. పొగతాగే వారిలో పురుషులు 9.3 కో ట్లు ఉండగా స్త్రీలు 72 లక్షలమంది ఉన్నారు.

**పోగాకు వినియోగం**

**గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4**

దేశవ్యాప్తంగా 13బి 15 ఏళ్ల వయసు బడిపిల్లల్లో 8.5 శాతం మంది పొగాకు వాడుతున్నట్లు కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టిన గ్లోబల్ యూత్ టొబాకో సర్వే4 లో తేలింది. మగ పిల్లల్లో 9.6 శాతం ఆడపిల్లల్లో 7.4 శాతం మంది పొగాకు ఉత్పత్తుల వాడుతున్నారు 29.5 శాతం మంది విద్యార్థులు పరోక్ష ధూమ పాన ప్రభావానికి లోనై పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి.

**ఇతరులు వదిలిన పొగ పీల్చడం వల్ల పెరుగుతున్న మరణాలు**

ఇందులో దారుణమైన విషయం ఏమిటంటే తాము స్వయంగా ధూమపానం చేయకపోయినా ఇతరులు వదిలిన పొగ పీల్చడం వల్ల దాదాపు 12 లక్షల మంది అమాయకులు మృత్యువాత పడుతున్నారు.

భారత దేశంలో క్యాన్సర్ మరణాల్లో దాదాపు 50 శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయని వైద్య ఆరోగ్య సర్వేలు తెలుపుతున్నాయి.

**శరీరాన్ని గుళ్ళ చేసే నిశ్శబ్ద శత్రువు పొగాకు**

పొగాకులో ఉండే నికోటిన్అనే రసాయనం మనిషిని బానిసగా మారుస్తుంది .పొగాకును నమలడం వల్ల



శరీరంలో కలిగే నష్టాలు అపారం. నికోటిన్ వదిలే రసాయనం వల్ల నష్టాలు చాలా ఉన్నాయి . నీకోటిన్ వినియోగం వల్ల పలు ఆర్థిక సామాజిక విపత్తు లు సంభవించే ప్రమాదాలు ఉన్నాయని సామాజిక ఆర్థిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రపంచంలో పొగ తాగే వారి సంఖ్య**

డబ్ల్యూ హెచ్ ఓ నివేదిక ప్రకారం ప్రపంచంలో పొగతాగే వారి సంఖ్య 2000 సంవత్సరంలో 135 కోట్లు ఉండగా 2024 నాటికి 120 కోట్లకు తగ్గింది.

**ఈ సిగరెట్ల వాడకం ప్రజారోగ్యానికి పొగ**

డబ్ల్యూ హెచ్ ఓ ఈ సిగరెట్ల వినియోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. నికోటిన్ ఉత్పత్తులను పెంచుకోవడానికి వ్యాపార సంస్థలు ఈ సిగరెట్ వ్యాప్తిని పెంచుతున్నాయి. సాధారణ సిగరెట్ తో పోలిస్తే ఈ సిగరెట్ 4 రెట్లు ఎక్కువ ప్రమాదకరమని పలు సర్వేల్లో తేలింది .ఈ సిగరెట్ల వినియోగాన్ని ప్రభుత్వాలు కట్టుదిట్టం చేయలేదనే ఆరోపణలు ఉన్నాయి.

ఈ సిగరెట్లు ఆన్లైన్లో వివిధ రూపాల్లో విచ్చలవిడిగా లభిస్తూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.

పిల్లలు యువకులు మొదటి సరదాగా ఈ సిగరెట్ వాడకానికి అలవాటుపడుతున్నారని పలు సర్వేలు పేర్కొంటున్నాయి. అనేక వైద్య ఆరోగ్య అంచనాల ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మిది మంది 18 ఏళ్లలోపు వయసువారే ఉన్నారని తేలింది .చాలామంది పిల్లలు 11 ఏళ్ల వయసులోనే పొగాకు ఉత్పత్తుల ను వివిధ రూపాల్లో వినియోగిస్తున్నారని తేలింది.

**వ్యాపార సంస్థలు లాభాలు**

వ్యాపార సంస్థలు తమ పొగాకు ఉత్పత్తులను అమ్ముకోవడానికి వివిధ ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా అమాయకులైన పిల్లలు యువతను ఆకర్షిస్తున్నాయి.

**మానవ వనరుల కొరత**

ఈ సిగరెట్ వేప్ పెన్ ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా నికోటిన్ మత్తు కలిగించే ఇతర రసాయనాలను పీల్చే సంస్కృతి బడి పిల్లలో పెరిగిపోతుంది. దేశ భవిష్యత్తును కాపాడే భావి పౌరుల ఆరోగ్యం దెబ్బతింటుంది. బాలలు యువత ధూమపానం 'గుట్కా వినియోగం నుంచి దూరంగా ఉంచాలి. లేనిచో దేశాభివృద్ధికి దోహదపడే మానవ వనరుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.

**సిగరెట్ల ఉత్పత్తుల నిషేధ చట్టాలను అమలు చేయాలి**

1)డబ్ల్యూ హెచ్ ఓ హెచ్చరికలను ప్రపంచ సభ్య దేశాల ప్రభుత్వాలు తుచ తప్పకుండా అమలు చేయాలి.
2)ప్రభుత్వంఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం సిగరెట్ల ఉత్పత్తుల నిషేదచట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలి. 3)బస్టాండ్లు 'రైల్వే స్టేషన్లు 'సినిమా థియేటర్లు వ్యాపార సముదా యాలలో బహిరంగ ప్రదేశాలలో పొగాకు సంబంధిత ఉత్పత్తుల విక్రయాలను ప్రకటనలను నిషేధించాలి.
4)విద్యాసంస్థల చుట్టూ వంద గజాల పరిధిలో ఉన్న దుకాణాల్లో షాపుల్లో పొగాకు సిగరెట్ అమ్మరాదు.పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిర్వహించే దుకాణాలు సంస్థల మీద చర్యలు చేపట్టాలి.
5)పిల్లలకు మైనర్లకు సిగరెట్లు గుట్కాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 6)ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన ఈ సిగరెట్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి. 7)పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రభుత్వం ప్రచారం చేయాలి.
8) విద్యాసంస్థల్లో సదస్సులు నిర్వహించాలి పాఠశాలలో కళాశాలలో పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాల మీద సదస్సులు సమావేశాలు నిర్వహించాలి. కౌన్సిలింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి
9)బహిరంగ ప్రదేశాలతో ధూమపానం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి.

**పొగాకు వల్ల కలిగే నష్టాలు ఆరోగ్య సమస్యలు**

పొగతాగడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు ఆర్థిక నష్టాల గురించి యువత కు కౌన్సిలింగ్ ఇవ్వాలి. హెల్ప్ లైన్ కేంద్రాలు అందుబాటులో ఉంచాలి. ఆరోగ్యమే మహాభాగ్యం ధూమపానం నుండి మనల్ని మనం రక్షించుకోవాలి.

సమాజాన్ని రక్షించాలి. ఇది సామాజిక బాధ్యత కేవలం పొగాకు నిషేధం పొగతాగడం ఒక్కరోజు నినాదాలకే పరిమితం కాకూడదు . పొగ తాగడం శాశ్వతంగా తగ్గించాలి. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున పొగతాగమని పొగ వద్దు ఆరోగ్యం ముద్దు అని ప్రతిజ్ఞ చేయాలి.ప్రభుత్వం పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు పొగాకు రహిత సమాజ స్థాపనకు ఉద్యమించాలి.

# మినిస్టర్ శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ కప్పు విజేతలు



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీ లో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. నరెందర్ రెడ్డి మాట్లడుతూ కరీంనగర్ జిల్లాలోని యువతి యువకులను ప్రోత్సహించడం కోసం మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు. ఇందులో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇందులో అండర్ 14 బాలికలు ,అండర్ 18 బాలికలు, అండర్ 14 బాలురు, అండర్ 18 బాలురు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 10000 ద్వితీయ బహుమతి 6000 రూపాయలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ నరేందర్ రెడ్డి అందించారు.

ఇందులో గెలుపొందిన విజేతలు అండర్ 18 బాయ్స్ విభాగంలో హర్ష ,హర్షిత్ లకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఒకరికి 5000 చొప్పున ఇద్దరికీ 10 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. అలాగే అండర్ 18 విభాగంలో రన్నర్ గా నిలిచిన నాగచైతన్య విఘ్నేశ్వరులకు ఒక్కరికి మూడు వేల చొప్పున 6000 రూపాయల బహుమతిని అందజేశారు. అండర్ 14 బాలిక విభాగంలో విజేతలుగా నిలిచిన ఆద్య శ్రేష్టలకు ఒకరికి 5000 చొప్పున 10,000 రూపాయల బహుమతిని అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన నందిని అన్ను లకు ఒకరికి 3000 చొప్పున 6000 రూపాయల నగదును నరేందర్ రెడ్డి అందజేశారు. అలాగే అండర్ 14 బాలుర విభాగంలో విజేతలు నిలిచిన తేజస్ సిద్విక్ులకు ఒక్కరికి 5000 చొప్పున పదివేల రూపాయల నగదు నరేందర్ రెడ్డి అందజేశారు. అలాగే రన్నర్ గా నిలిచిన మణిధర్ శ్యామ్ ఒకరికి 3000 చొప్పున 6000 రూపాయల నగదును అందజేశారు. ఈ బ్యాడ్మింటన్ పోటీలలో ముందుగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా సెక్రెటరీ బండారి శేఖర్,.బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు యుగంధర్ ,రాధాకృష్ణ ,ప్రభాకర్ ,రాజిరెడ్డి కందుకూరి శంకర్ ,నరేష్ ,శివశంకర్, రాజేందర్ ,నాగరాజు ,రఘు. లక్ష్మణ చారి, శ్రవణ్. లక్ష్మణరావు తో పాటు బ్యాట్మెంటన్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనసైన్యం సిటి




























## మనము చేసిన మంచి పనులే మనకు గుర్తింపునిస్తాయి



**జనసైన్యం సిటి**

మనం చేసిన మంచి పనులే మనకు గుర్తిశీపు నిస్తాయని ఆర్థివో కె.మహేశ్వర్ అన్నారు. అయన పదివివిరమణ ను పురుష్కరిచుకొని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదవిరమణ శుభాకాంక్షలు తెలపటం జరిగింది.ఈ సందర్భంగా ఆర్థివో కే. మహేశ్వర్ మాట్లాడుతూ వయస్సు అనేది శరీరనికి కానీ మనసుకు కాదని రానున్నరోజుల్లో సమాజసేవ కార్యక్రమలతో ముందుకు వెళ్ళటం జరుగుతుందనితెలిపారు. సహకరిశీచిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ ఎలక్షన్ ఇంచార్జ్ సత్తినేని శ్రీనివాస్, బత్తిని కీర్తి లత పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..



**జనసైన్యం సిటి**

భగత్ నగర్ లో ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి జన్మదిన వేడుకలను 42 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారోజు రాకేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు పేదల పెన్నిధి అని పేదల సమస్యల పరిష్కారంలో ముందుంటున్నారని పేర్కొన్నారు.

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. శ్రీపాదరావు ఆశయాల సాధనకు శ్రీధర్ బాబు నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో శ్రీధర్ బాబు ప్రత్యేక ముద్ర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న వేల్పుల వెంకటేష్ కనకరాజు క్రాంతి రవి తిరుపతి తదితరులు పాల్గొన్నారు .

వృద్ధ ఆశ్రమంలో అన్నదానం..

హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వృద్ధాశ్రమంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని 42 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ బాబు యువసేన జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వృద్ధులకు అన్నదానం చేశారు. అదేవిధంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దుద్దుల శ్రీధర్ బాబు యువసేన అధ్యక్షుడు నా రోజు రాకేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు యువసేన జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్ కనకరాజు రాజేష్ డాక్టర్ రాజన్న గౌడ్ క్రాంతి రవి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం-2 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా "అమ్మ మాట -- అంగన్వాడి బడిబాట" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యతో పాటు సామాజిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు.అనంతరం చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్, గ్రామ కార్యదర్శి నరసయ్య, అంగన్వాడి టీచర్లు, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి.




**జనసైన్యం సిటి**

స్థానిక పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు కు నిరసనగా ఆందోళన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి . లిజూపాక శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు మాటల కానుక కార్పొరేట్ కంపెనీలకు ఇస్తున్నారు, ఈరోజు పెట్రోల్ డీజిల్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అందే విధంగా పెంచుతూ పేదలకు తిండి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు చార్జింగ్ ఆగాయే అంటూ ప్రజలను వచ్చేతట్టు చేస్తున్న బిజెపి మతతత్వ పార్టీకి చెప్పాలని ప్రజల కోరుతున్నాం ఎన్నడు లేని విధంగా ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర తగ్గుతున్న పెట్రోల్ మాత్రం తగ్గడం లేదు కార్పొరేట్ కంపెనీలు అయినా సమర్ కంపెనీలకు ఇష్టం వచ్చినట్టుగా దోచుకోమని మోడీ గారే సెలవు ఇచ్చారు పేద ప్రజలు మాత్రం పెట్రోల్ కొనకండి బంగారం కొనకండి తిండి తినకండి పొదుపుగా ఉండండి అదే దేశభక్తి అంటూ చల్లగా సెలవిస్తున్నాడు తన మాటలు వెనుక ఏమి అర్థం దాగి ఉందో తెలుసుకొని పోరాటం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా తనకు రావలసిన వ్యాట్ తీసుకుంటూ పేద ప్రజలకు ధరల భారాన్ని మోపుతుంది కార్పొరేట్ కంపెనీలు మాత్రం కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న ధరలు మాత్రం జూదం లాగా పెంచుతూ యుద్ధం పేరుతోటి నాటకాలు ఆడుతూ పేద ప్రజలు పీల్చి ఫిక్స్ చేస్తున్నారు ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని మోడీ ప్రభుత్వాన్ని చేరిస్తున్నా , ప్రజలకు కూడా ఈ చేతిలో సెల్ఫోన్ ఉంది పెట్రోల్ డీజిల్ అత్యవసర వస్తువులు వాడుతున్న మనం ఈ ధరలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా ద్వారా అయినా తమ తమ నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి చేరే విధంగా ఉద్యమించాలని కోరుతున్నాం .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఆడెపు శంకర్ గొల్లపల్లి చంద్రన్న ్రూ రాష్ట్ర యువజన నాయకులు భూసనవేణి కృష్ణ ఈసంపల్లి రాజేందర్ ్రూ అరుణోదయ నాయకులు చిలుక రాజు పుష్పక దేవన్న రవి శ్రీనివాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు .

## మతం మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

**జనసైన్యం సిటి**



ాజ హక్కుల పోరాట సంఘం రౌండ్ టేబుల్ సమావేశం

ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ హోదా వర్తించదు, అదే విధంగా అట్రాసిటీ చట్టం వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ S C హక్కుల పోరాట సంఘం స్వాగతిస్తున్నది.అదేవిధంగా ఆర్టికల్ 341, 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను అమలు చేస్తూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ కులాల వారికి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ సర్టిఫికెట్ ను రద్దుచేసి వారందరినీ బీసీసీ రిజర్వేషన్ కు చెందిన వారిగా గుర్తించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తున్నది. ఒకవేళ ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ కూడా ఎస్సి రిజర్వేషన్ ను రద్దు చేసుకోకుండా బీసీసీగా నమోదు చేసుకోకుండా అక్రమంగా కావాలని ఉద్దేశపూర్వకంగా ఎస్సీ రిజర్వేషన్ పొందుతున్న వారందరిపై తక్షణమే వారి ఎస్సీ హోదా రద్దుచేసి అట్రాసిటీ కేసులు పెట్టాల్సిందిగా ఈ ాజ హక్కుల పోరాట సంఘం డిమాండ్ చేస్తున్నది.

అంతేకాదు ఆయా రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత కొన్ని ఏళ్ల నుండి దళిత క్రైస్తవ పేరుతో కొన్ని సంఘాలు ఏర్పడడం అదేవిధంగా దళిత క్రైస్తవుల పేరుతో సమావేశాలు పెట్టబడుతున్నాయి. ఇలాంటి సమావేశాలకు సంఘాలకు పూనుకుంటున్న వారందరిపై ఆయా సమావేశాలకు హాజరవుతున్న వారందరి పై చట్టప్రకారం విచారణ జరిపి అందులో ఎవరైతే ఎస్సీలుగా చలామణి అక్రమంగా అవుతున్నారో వారి యొక్క ఎస్సీ హోదా కూడా రద్దుచేసి వారందరిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఈ S C హక్కుల పోరాట సంఘం సమావేశం డిమాండ్ చేస్తున్నది.

ఎస్సీ కులాల నుండి క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ అలాంటి వారికి ఎస్సీ హోదా రద్దు చేయబడి బీసీసీ గా గుర్తించబడతారని, రాజ్యాంగం స్పష్టంగా చెప్పినప్పటికీ క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలను గుర్తించే విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉండడం చేత మరోవైపు 1976 రాజ్యాంగం 42 వ సవరణ లో చేర్చబడిన సెక్యులర్ అనే పదం వల్ల కూడా ఈ మతం మారిన వారిని గుర్తించడం కష్టతరంగా మారింది. గుర్తించాల్సిన అధికారులు సైతం సరైన నిర్ణయం తీసుకోలేక దొంగలకే తాళాలు అప్పజెప్పాల్సిన పరిస్థితి. కాబట్టి ఈ సెక్యులర్ విధానంలో మత స్వేచ్ఛను కల్పించిన విధానంలో కొన్ని నూతన విధివిధానాలు చేయాల్సిన అవసరం ఉందని ఈ SC హక్కుల పోరాట సంఘం సమావేశం భావిస్తున్నది. సెక్యులర్ విధానాన్ని అడ్డుపెట్టుకొని మతం మారినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్ ను పొందుతూ నిజమైన దళితులకు అన్యాయం చేస్తున్నారు. ఇంకా చట్టాల్లో ఈ లొసుగులు ఇలాగే కొనసాగితే యావత్ దేశంలో నిజమైన దళితులు మరింత అనగదొక్కబడి కిందికి దిగజారిపోయే ప్రమాదం పొంచి ఉన్నది. ఈ దేశంలో ఎస్సీ కులాలు ఎస్సీ ఉపకులాల యొక్క చరిత్ర అద్భుతమైనది, అమోఘమైనది నాటి వ్యవస్థలో ఉన్న కొందరు దోపిడి దారుల వల్ల ఈ దేశంలో ఎస్సీ కులాలు అంటరానివిగా మారిన మాట వాస్తవం. కానీ హిందూ సనాతన ధర్మంలో ఎస్సీ కులాల ప్రజల ఆచార సంప్రదాయాలు చాలా గొప్పవి. తరతరాలుగా ఎన్నో కష్టాలు నష్టాలు అవమానాలు అపజయాలు ఎదురైనప్పటికీ ఈ దేశానికి ఈ ధర్మానికి వెన్నుముకగా నిలబడిన వ్యవస్థ ఎస్సీ సామాజిక వర్గం. ఎస్సీ కులాలు లేని హిందూ సనాతన ధర్మం మనకు కనపడదు. ఎస్సీ కులాలు అంతరించిన నాడు ఈ దేశంలో సనాతన ధర్మం ఒంటి కాలుపై నిలబడక తప్పదు. ఇప్పటికే ఎస్సీలు అంటే క్రైస్తవులు క్రైస్తవులు అంటే ఎస్సీలు అనే విధంగా తయారైన సమాజంలో గత కొంతకాలం నుండి నేటి ఆధునిక ఎస్సీ యువ నాయకత్వం ముందుకు వస్తుండడం ముఖ్యంగా జాతీయవాద సిద్ధాంతంతో పనిచేస్తుండడంతో అసలైన ఎస్సీలు అంటే ఎవరు క్రైస్తవులు అంటే ఎవరనే ఒక తేడా స్పష్టంగా సామాన్య ప్రజలు తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్టం నుండి వెళ్లిన ఒక కేసుకు సంబంధించిన విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం చాలా స్పష్టంగా మతం మారిన ఎస్సీలకు ఎస్సీ హోదా మరియు అట్రాసిటీ హోదా వర్తించదని తీర్పు ఇవ్వడం జరిగింది.

కాకపోతే మతం మారిన వారిని గుర్తించడంలో ఉన్న ఇబ్బందులపై రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు వారు ఈ దేశానికి ఒక విధి విధానం అందించాలని కోరుతున్నది ఈ ఎస్సి సంఘాల ఐక్య వేదిక.

మతం మారిన వారు స్వయంగా ఒప్పుకుంటే తప్ప మతం మారినట్టు గుర్తించడం కష్టంగా మారింది. కాబట్టి నిజమైన దళితులను వారి హక్కులను ఆచార సంప్రదాయాలను రక్షించే క్రమంలో సెక్యులర్ మరియు మత స్వేచ్ఛ లాంటి చట్టాల్లో మార్పులు చేర్పులతో అందరికీ ఒకేలా కాకుండా ఎస్సీ రిజర్వేషన్ ను దృష్టిలో పెట్టుకుని నూతన విధానాలను రూపొందించాల్సిన అవసరం అత్యంత ఆవశ్యకమని ఈ SC హక్కుల పోరాట సంఘం సమావేశం వేదిక భావిస్తున్నది.ఈ కార్యక్రమం లో సభా అధ్యక్షులు దావు సంతోష్ కుమార్ SC పోరాట సంఘము రాష్ట్రఅధ్యక్షులు మారేడు మోహన్,Dr వంశ తిలక్ ,దొంతు మల్ల రాంబాబు ,లక్ష్మినారాయణ,లక్ష్మణ్,కన్నం శంకర్, సంబోజి సునీల్ పాముల రమణ ఈ కార్యక్రమంలో 100 మంది రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది


30 Years
OF EXCELLENCE
Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE . EMPOWER . ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st
RANK
A Legacy of Leadership!
Best from Karimnagar,
Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance.
Motivation.
Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work,
Dedication and Determination
have made us all
extremely proud.
Keep Shining!
DREAM BIG.
WORK HARD.
ACHIEVE THE BEST.

# రన్నింగ్ కాలమ్

తెలంగాణ అనే పదం
తెలుగుల లేనే లేదట
మన వారి అస్తిత్వం
లెక్కకు రానే రాదట

ఆంధ్ర మహానాడులో
మనోడి కారుకూతలు
మళ్లీ ఇక్కడికొస్తే పెట్టు
కర్రు కాల్చి వాతలు



-పెనుగొండ
బసవేశ్వర్..

# తండ్రికి తగ్గ తనయుడు శ్రీపాదరావు బాటలో శ్రీధర్ బాబు

జనసైన్యం సిటి



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు నగరంలోని ఇందిరా చౌక్‌తో పాటు పలు ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు నాయకులతో కలిసి కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "మా నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రతి కార్యకర్తకు 'అన్నా' అని పిలిస్తే 'నేను ఉన్నా' అని పలికే దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి జన్మదినాన్ని నగరంలోని దాదాపు 70 ప్రాంతాల్లో కార్యకర్తలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా సేవలందించి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రానికి కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారు. తన తండ్రి శ్రీపాదరావు బాటలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయునిగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. "శ్రీధర్ బాబు గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మంత్రిగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు ఆయనకు మరెన్నో గొప్ప పదవులు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో కాంగ్రెస్ నేత వీర దేవేందర్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ తో కలిసి కేక్ కట్ చేసి రాగి జవా పంపిణీ చేసారు, అంబేద్కర్ స్టేడియంలో గుడిపాటి రమణ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియం వాకర్స్ కేక్ కట్ చేసారు, పాలిటెక్నిక్ వెటర్నరీ కాలేజీ గ్రౌండ్ లో స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగం తో కలిసి వెటర్నరీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసారు, కార్పొరేటర్ పడిశెట్టి వసంత భూమయ్య ఆధ్వర్యంలో కోతి రాంపూర్ లోని లోని గిద్దెపెరుమాళ్ళ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు , S C సెల్ నాయకులు జీడి రమేష్ ఆధ్వర్యంలో కోర్ట్ సర్కిల్ లో కేక్ కట్ చేసారు, గాంధి రోడ్డులోని వృద్ధులు వికలాంగుల ఆశ్రమంలో అసంపల్లి వాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేసారు, కరీంనగర్ బస్టాండ్ ఎదుట ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణి చేసారు, మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గలో మైనారిటీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పూల చదర్ సమర్పించారు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నాగుల సతీష్ ఆధ్వర్యంలో కమన్ వద్ద అన్నదాన కార్యక్రమం చేసారు, మైనారిటీ వైస్ చైర్మన్ కలియుముద్దీన్ ఆధ్వర్యంలో కశ్మీర్ గడ్డలోని రైతు బజార్ వద్ద కేక్ కట్ చేశారు. పై కార్యక్రమాలలో నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, చర్ల పద్మ, కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, నిహాల్, దిండిగాల మధు, వేల్పుల వెంకటేష్, గోపు మల్లారెడ్డి, కంరుద్దీన్ బషీరుద్దీన్, గంగుల దిలీప్, అమీర్, అబ్దుల్ బారి, ఫజల్, మాదాసు శ్రీనివాస్, బొబ్బిలి విక్టర్, కుంభాల రాజకుమార్, జొన్నల రమేష్, షబానా, వరదాల లింగమూర్తి, మూల కృష్ణారెడ్డి, హస్త పురం రమేష్, గ్రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హస్త పురం తిరుమల, జమీల్ ఖాన్, శిల్ప, తోట అంజయ్య, మాలోతు మహాలక్ష్మి, నూనె గోపాల్ రెడ్డి, స్వప్న శ్రీ, హైమద్, అజ్మత్, కూన దామోదర్, పోరండ్ల రమేష్, లాయక్, గడప శ్రీనివాస్, జి ఎస్ ఆనంద్, బషీరుద్దీన్, ఖలీముద్దీన్, అందశంకర్, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# అమ్మ మాట అంగన్వాడి బాట

జనసైన్యం సిటి



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపూర్, వర్షకోండ గ్రామలలో శనివారం ప్రజా పాలన భాగంగా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమన్ని అంగన్వాడీ టిచర్లు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలి నిర్వహించి అంగన్వాడీ కేంద్ర లలో పిల్లలను చెర్పించాలని,ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందించే తదితర వనరులు పట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు బస శ్రావణ్,పోనుకంటీ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి ,అంగన్వాడీ టిచర్ లు గిరిజ,రత్న మాల, ఎస్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులను చేరదీసిన స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమం

జనసైన్యం సిటి



పది రోజుల నుండి తిండి లేక పస్తులు ఉంటున్న వృద్ధ దంపతులను చేరదీసిన స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమం .వేదిరి గ్రామానికి చెందిన సామల ఎల్లయ్య ఇంద్ర అనే దంపతులకు ఇద్దరు కొడుకులు ఒక బిడ్డ ఒక కొడుకు చనిపోయాడు రెండో కొడుకు దుబాయ్ కి వెళ్ళిపోయాడు బిడ్డ కూడా పట్టించుకోవడం లేదు అక్కడి ఇరుగుపొరుగువారు మరియు వీళ్ళ దూర బంధువులు మన స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమానికి వచ్చి వారి గురించి వాళ్లు ఇద్దరూ భార్యాభర్తలు చనిపోతానని అంటున్నారు సార్ చెప్పుకుంటూ చాలా బాధపడినారు ఎలాగైనా సార్ మీరు వాళ్లను ఆశ్రమంలో చేర్చుకోండి కావాలంటే మీరు ఒకసారి వచ్చి వాళ్ళ పరిస్థితి చూడండి అని చెప్పడం జరిగింది నేను అక్కడి వెళ్లి చూస్తే నా మనసు చెల్లించి పోయింది వారిని వెంటనే మన స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమం హక్కును చేర్చుకుంది . గత ఆరు సంవత్సరాల నుండి ఎల్లయ్య ఆరోగ్యం బాగాలేక తన భార్య ఇంద్ర అతని పని చేసుకుంటూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ కాలాన్ని గడుపుతున్నారు ఇప్పుడు ఆమె కూడా ఒంట్లో బలం లేక పనిచేయడానికి ఆరోగ్యం సహకరించక గత పది రోజుల నుండి తినడానికి ఏమీ లేక పస్తున ఉంటున్నారు ఇలాంటి ఎంతోమంది అభాగ్యులకు అండగా ఉంటున్న మన స్పందన అనాథ వృద్ధాశ్రమం.

# దీకొండ కుమారస్వామి కి జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ అవార్డు

జనసైన్యం సిటి

యం ఆర్ పి స్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి కి జ్ఞాన సూర్యుడు అంబేద్కర్ అవార్డు మానవ సేవే మాధవ సేవ అని ఎన్నో సామజిక సేవ చేసి దళిత జాతి ని చైతన్య వంతులను చేస్తూ నందుకు అరుదైన గౌరవం అందించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుసన్, రాష్ట్ర కమిటీ మరియు జిల్లా అధ్యక్షులు జట్టిపల్లి అనిల్ కుమార్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.




# మున్సిపల్ కార్పొరేషన్ లో సింగిల్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి.

జనసైన్యం సిటి




కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో యుఐడిఎఫ్ నిధులతో చేపట్టిన టెండర్లకు సింగిల్ టెండర్లు మాత్రమే దాఖలు అయినందున వెంటనే వాటిని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

టెండర్ల ప్రక్రియ పై శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ నాయకులతో పంజాల శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలకు ముందు మంజూరైన 50 కోట్ల రూపాయల పనులకు టెండర్లు నిర్వహించిన వాటికి ఆమోదం లభించకుండా అడ్డుపడి కాంట్రాక్టర్లు తిరిగి అన్ని డివిజన్లకు ప్రాధాన్యమిస్తూ టెండర్లు నిర్వహిస్తే వాటిలో 87 టెండర్లలో 69 పనులకు సింగిల్ టెండర్ మాత్రమే దాఖలు కావడం చూస్తుంటే మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి అక్రమాలు జరిగే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందని, పెద్ద మొత్తంలో పనులకు కేవలం ఒక బిడ్ రావడం పలు అనుమానాలకు తావిస్తోందని,టెండర్ ప్రక్రియలో పోటి లేకపోవడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగే అవకాశం ఉందని,ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని ,

పెద్ద,పెద్ద పనులకు పలువురు కాంట్రాక్టర్లు పోటీపడే అవకాశం ఉన్నా ఈసారి సింగల్ టెండర్ మాత్రమే వేయడం వెనుక ఆంతర్యమేంటో అర్థంకావడం లేదని,నగర ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయని,బిడ్ పక్రియ పారదర్శకత అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నగర పాలక సంస్థలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీనీ,ఆ పాలక వర్గాన్ని మచ్చిక చేసుకోవడంలో కాంట్రాక్టర్లు ముందుంటారని, బల్దియాలో ఎలాంటి టెండర్ల ప్రక్రియ జరిగినా కాంట్రాక్టర్ల పెత్తనం కనబడుతుందని, ఐఏఎస్ అధికారి కమిషనర్ గా ఉన్నప్పటికీ అవినీతి రాజ్యమేలుతుందని, అధికారులకు మున్సిపల్ పై పట్టు లేకపోవడం సిగ్గుచేటని, వెంటనే మున్సిపల్ లో దాఖలైన సింగిల్ టెండర్లను రద్దు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, టేకు మల్ల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

# వరి కొయ్యకాలు కాల్చవద్దు



**జనసైన్యం సిటి**

అక్కన్నపేట మండలం రామవరం క్లస్టర్ పరిధిలోని హతిరం తండా గ్రామంలో వరి కొయ్యకాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయ విస్తరణ అధికార శ్రీలత రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే కొయ్యకాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలో ఉండే వానపాములు, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వంటి ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. దీంతో నేలలో సేంద్రియ పదార్థం తగ్గిపోయి, భూసారం క్షీణించే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా పంట అవశేషాలను కాల్చడం వల్ల కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మీథేన్ వంటి హానికర వాయువులు వాతావరణంలోకి విడుదలై పర్యావరణ కాలుష్యానికి దారితీస్తాయని, ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. పంట అవశేషాల నిర్వహణలో భాగంగా రైతులు రోటవేటర్ వంటి యంత్రాల సహాయంతో వాటిని భూమిలో కలియదున్నాలని, అవశేషాలు త్వరగా కుళ్లేందుకు వేస్ట్ డికంపోజర్ లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వినియోగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ చట్టం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 27 ప్రకారం పంట అవశేషాలను బహిరంగంగా కాల్చడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ. 5 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి-సోమ, ఉప సర్పంచ్ వినోద్, శ్రీరామ్ తండా సర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**జనసైన్యం సిటి**

ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు తో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే "రైతు గోస బీజేపీ భరోసా" పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని , మంత్రులే తల తోక లేని సమాధానాలు చెబుతున్నారని , వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు

ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని , మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వం తో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని , కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ద ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ,. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెప్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొడత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ లాభాల కోసం దేశ ఆర్థిక వ్యవస్థను బలిపీఠంపై పెట్టారా?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని కేంద్ర ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా, నేలమీద కనిపిస్తున్న వాస్తవాలు మాత్రం పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని చూపుతున్నాయి. మార్కెట్‌లోకి వెళ్లిన సాధారణ మనిషికి ధరల దెబ్బ కనిపిస్తున్నది. ఉద్యోగాల కోసం తిరుగుతున్న యువతకు అభివృద్ధి నినాదాల అసలు రూపం అర్థమవుతున్నది. చిన్న వ్యాపారులు మూతపడుతుంటే, రైతులు అప్పుల కష్టాల్లో కూరుకుపోతుంటే, మధ్యతరగతి కుటుంబాలు రోజువారీ ఖర్చులను తగ్గించుకుంటూ బతుకుతుంటే - "భారత్ ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ" అనే ప్రచారం కేవలం గణాంకాల మాయాజాలమా అనే ప్రశ్న తలెత్తడం సహజం.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభానికి కేవలం అంతర్జాతీయ పరిస్థితులనే కారణంగా చూపించడం వాస్తవాలను దాచిపెట్టడమే. పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్నాయన్నది నిజమే. కానీ భారత్‌లో ఆర్థిక బలహీనతలు ఈ యుద్ధాలకు ముందే ప్రారంభమయ్యాయి. నోట్ల రద్దు, తడబాటు జీఎస్టీ అమలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, వ్యవసాయం నుంచి చిన్న పరిశ్రమల వరకు కార్పొరేట్ ఆధిపత్యాన్ని పెంచే విధానాలు --- ఇవన్నీ కలిపి దేశీయ డిమాండ్‌ను బలహీనపరిచాయి. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. అదే ఇప్పుడు ఆర్థిక వ్యవస్థకు పెద్ద ప్రమాదంగా మారింది.

దేశంలో నిరుద్యోగం అత్యంత ఆందోళనకర స్థాయిలో ఉంది. ముఖ్యంగా పట్టభద్రులలో, యువతలో ఉద్యోగ సంక్షోభం తీవ్రమైంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) వంటి సంస్థల అంచనాల ప్రకారం యువ నిరుద్యోగం అనేక రాష్ట్రాల్లో 20 శాతం దాటుతున్నది. ఐటీ రంగంలో నియామకాలు మందగించాయి. తయారీ రంగం ఆశించిన స్థాయిలో విస్తరించలేదు. "మేక్ ఇన్ ఇండియా" నినాదం పెద్ద ఎత్తున వినిపించినా, తయారీ రంగం జీడీపీలో వాటా ఆశించినంతగా పెరగలేదు. కోట్లాది ఉద్యోగాలు వస్తాయని చెప్పినా, వాస్తవానికి కాంట్రాక్టు ఉద్యోగాలు, గిగ్ వర్క్, తాత్కాలిక ఉపాధే పెరిగింది.

ఇక ధరల పెరుగుదల ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం అన్నిరంగాలపై పడుతున్నది. వంటనూనెలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, విద్యుత్ చార్జీలు - అన్నీ సామాన్యుడి సామర్థ్యానికి మించి వెళ్లాయి. ప్రభుత్వం ప్రకటించే రిటైల్ ద్రవ్యోల్బణం ఒక సంఖ్య మాత్రమే. కానీ కుటుంబ బడ్జెట్‌ను నడిపే గృహిణికి అసలు ద్రవ్యోల్బణం మార్కెట్‌లోనే కనిపిస్తున్నది. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు పెరుగుతుండటంతో మధ్యతరగతి అప్పులపాలవుతున్నది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు భారీ పన్ను రాయితీలు ఇస్తూనే, సంక్షేమ ఖర్చులను క్రమంగా తగ్గిస్తున్నదన్న విమర్శలు పెరుగుతున్నాయి. 2019లో కార్పొరేట్ పన్ను తగ్గింపుతో లక్షల కోట్ల రూపాయల ఆదాయం



ప్రభుత్వ ఖజానాకు తగ్గిపోయింది. కానీ అదే సమయంలో విద్య, ఆరోగ్యం, ఉపాధి హామీ వంటి రంగాలకు తగిన స్థాయిలో నిధులు పెరగలేదు. ప్రభుత్వ బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల రుణాలు రైట్ ఆఫ్ అవుతుంటే, రైతు రుణ మాఫీలపై మాత్రం ఆర్థిక క్రమశిక్షణ పేరుతో ఉపన్యాసాలు వినిపిస్తున్నాయి. ఈ విరుద్ధ వైఖరి ఆర్థిక విధానాల అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నది.

దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతున్నదన్నది అంతర్జాతీయ సంస్థల నివేదికలతో కూడా స్పష్టమవుతున్నది. ఒకవైపు కోట్లాది మంది ఉచిత ధాన్యంపై ఆధారపడుతుంటే, మరోవైపు కొద్దిమంది బిలియనీర్ల సంపద విపరీతంగా పెరుగుతున్నది. ఇది అభివృద్ధి సమానంగా జరగడం లేదనే సంకేతం. ఆకలి, నిరుద్యోగం, అసమానతలు పెరుగుతున్న సమయంలో స్టాక్ మార్కెట్ సూచీలు పెరగడం మాత్రమే ఆర్థికాభివృద్ధికి సూచిక కాదు.

విదేశీ మారక నిల్వలు తగ్గడం, రూపాయి విలువ పడిపోవడం కూడా ఆర్థిక వ్యవస్థలోని ఒత్తిడిని సూచిస్తున్నాయి. దిగుమతులపై అధిక ఆధారపడటం, ముఖ్యంగా ఇంధన అవసరాల కోసం విదేశాలపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో చిన్న మార్పు వచ్చినా దేశీయ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్నది. "ఆత్మనిర్భర్ భారత్" అనే నినాదం వినిపించినా, కీలక రంగాల్లో దిగుమతులపై ఆధారపడే పరిస్థితి మారలేదు. ప్రభుత్వం ప్రతి సమస్యకు అంతర్జాతీయ పరిస్థితులను కారణంగా చూపుతూ తప్పించుకోవడం ఇక సాధ్యం కాదు. ఎందుకంటే ప్రజలు తమ జీవితాల్లో ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అనుభవిస్తున్నారు. ఉద్యోగం లేకుండా ఉన్న యువకుడికి జీడీపీ వృద్ధి కథనాలు ఉపయోగం లేవు. పెరిగిన గ్యాస్ ధరతో మళ్లీ కట్టెల పొయ్యి వాడుతున్న మహిళకు అభివృద్ధి ప్రకటనలు ఉపశమనం ఇవ్వవు. రైతుకు పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, చిన్న వ్యాపారికి కొనుగోలుదారులు లేకపోతే, ఆర్థిక వ్యవస్థలో ఎక్కడో తీవ్రమైన లోపం ఉన్నట్టే.

దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలంటే కార్పొరేట్ కేంద్రిత విధానాల నుంచి ప్రజాకేంద్రిత విధానాల వైపు మళ్లాల్సిన అవసరం ఉంది. ప్రజల చేతిలో డబ్బు పెరిగితేనే డిమాండ్ పెరుగుతుంది. డిమాండ్ పెరిగితేనే పరిశ్రమలు విస్తరిస్తాయి. ఉపాధి కల్పన, వ్యవసాయ బలోపేతం, చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు రక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం, విద్యా-ఆరోగ్య రంగాల్లో భారీ పెట్టుబడులు --- ఇవే స్థిరమైన ఆర్థికాభివృద్ధికి పునాదులు. లేకపోతే ప్రకటనల్లో మాత్రమే వెలిగే అభివృద్ధి, నేలమీద ప్రజల జీవితాల్లో చీకట్లను మరింతగా పెంచే ప్రమాదం ఉంది.

# రైల్వే మార్గం కావాలి





**జనగామ జనసైన్యం**

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అనుసంధానం, ప్రజల చిరకాల కోరిక మేరకు సూర్యాపేట-జనగాం-సిద్దిపేట మీదుగా సుమారు 120 కి.మీ నూతన బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ నిర్మించాలని ఈ ప్రాంత ప్రజల పక్షాన సీనియర్ పాత్రికేయులు బులుసు ఈశ్వర్ కుమార్, కన్న పరశురాములు కోరారు ఈ మేరకు వారు రైల్వే మంత్రి కి వినతి పత్రం పంపారు.

సూర్యాపేట వరకు రైలు మార్గం మంజూరు అయిన నేపథ్యం లో దీనిని జనగామ మీదుగా సిద్దిపేట వరకు పొడిగిస్తే దక్షిణాది కి ఉత్తరాదికి ప్రస్తుతం ఉన్న కాజీపేట కు ప్రత్యామ్నాయం గా మరో మార్గం ఏర్పడుతుంది . కాజీపేట పై వత్తిడి తగ్గుతుంది. సికింద్రాబాద్ కాజీపేట మధ్య జనగాం జంక్షన్ గా ఏర్పడుతుంది. సూర్యాపేట సిద్దిపేట వరకు దాదాపు 150 కి.మీ. మేర పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది.ప్రాజెక్ట్ ఆవశ్యకత గురించి వివరిస్తూ ప్రస్తుతం విజయవాడ -కాజీపేట - నాగపూర్ మెయిన్ లైన్, సికింద్రాబాద్ -మన్మాడ్ లైన్ మధ్య తూర్పు-పడమర కనెక్టివిటీ లేదు. ఈ లైన్ వల్ల సూర్యాపేట-సిద్దిపేట డైరెక్ట్ లింక్ ఏర్పడుతుంది. సూర్యాపేట నుండి సిద్దిపేట/కరీంనగర్ వెళ్లేందుకు ప్రస్తుతం 270 కి.మీ ప్రయాణం. ఈ లైన్ వల్ల 150 కి.మీ దూరం, 4 గంటల సమయం ఆదా కాగలదని తెలిపారు. జనగామ సిద్దిపేట మార్గం లో రైల్వే లైన్ జనగామ కొమురవెల్లి నిర్మిస్తే చాలు. కొమురవెల్లి నుండి సిద్ది పేట వరకు రైల్వే లైన్ పూర్తి అయింది.ఈ మార్గం పూర్తిగా మైదాన ప్రాంతం. భూసేకరణ ఖర్చు తక్కువ. వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, గ్రానైట్ రవాణాకు అధిక ఫ్రైట్ రెవెన్యూ వస్తుంది. సూర్యాపేట, జనగాం, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లాల్లో 25 లక్షల మందికి పైగా జనాభాకు రైలు సౌకర్యం లేదు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నా ఎన్ హెచ్-65, ఎన్హెచ్-365 పై వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి.

రాబోయే 2026-27 రైల్వే బడ్జెట్‌లో సూర్యాపేట -జనగాం -సిద్దిపేట నూతన లైన్ కోసం సర్వే మంజూరు చేసి, నిధులు కేటాయించవలసిందిగా కోరుచున్నాము. ఈ ప్రాజెక్ట్‌ను వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కేటగిరీ కింద పరిగణించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌కు ఈ లైన్ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేయగలరనీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను మన్నించి, ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదముద్ర వేసి మా ప్రాంత అభివృద్ధికి తోడ్పడగలరని వారు విజ్ఞప్తి చేశారు.

# బీసీ సంక్షేమ శాఖలో బదిలీల పేరుతో అక్రమాలకు అండదండలా?

**జనసైన్యం సిటి**



అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై చర్యలు కాకుండా పదోన్నతులు, కీలక పోస్టులు ఎందుకు?

బీసీ సంక్షేమ శాఖలో ఇటీవల చేపట్టిన బదిలీలు, పదోన్నతులు మరియు అధికారుల నియామకాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శి.పెద్ది శ్రీధర్ రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా బదిలీ విధానం అమలులో ఉన్నప్పటికీ, కొంతమంది అధికారులు, ఉద్యోగులు మాత్రం 20 నుంచి 30 సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో కొనసాగుతూ అధికార వ్యవస్థను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సాధారణ ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీలకు వెళ్లాల్సి వస్తుండగా, కొందరికి మాత్రం ప్రత్యేక మినహాయింపులు లభించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని కోరారు.కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ పరిధిలో వెలుగులోకి వచ్చిన విద్యుత్ కుంభకోణంలో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందనే ఆరోపణలు ఉన్నప్పటికీ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుండా కేవలం పేరుకే విచారణ జరిపి మరో జిల్లాకు బదిలీ చేయడం విచారకరమన్నారు.అంతేకాకుండా, పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఉద్యోగికి శాఖాపరమైన విచారణ పూర్తికాకముందే పదోన్నతి కల్పించి జిల్లా అధికారిగా నియమించడం, అనంతరం మళ్లీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోనే కీలక బాధ్యతలు అప్పగించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.గత మూడు దశాబ్దాలుగా ఒకే జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారుల వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, రాష్ట్ర కార్యాలయంలో సైతం సంవత్సరాల తరబడి ఒకే స్థానంలో కొనసాగుతున్న అధికారుల పాత్రపై సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని బాధ్యతల నుండి తప్పించి విచారణ పూర్తి చేసే వరకు ప్రాధాన్యత లేని పోస్టులకు పరిమితం చేయాల్సి ఉండగా, వారికి మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించడం అవినీతిని ప్రోత్సహించే చర్యగా కనిపిస్తోందని శ్రీధర్ రాజు పేర్కొన్నారు.బీసీ సంక్షేమ శాఖలో ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులు, నియామకాలపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపి నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని బీసీ సంక్షేమ సంఘం తరపున కోరినట్లు తెలిపారు.

# పేదల వైద్య సహాయానికి ప్రభుత్వం అండ

**జనసైన్యం సిటి**



అక్కన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కులను మంజూరు చేసింది. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపెల్లి ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా ఉందని పేర్కొన్నారు. అక్కన్నపేట మండలానికి ఒకేసారి 53 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడం ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ "ఏకాత్మత మానవ వాదం సిద్ధాంతమే బిజెపి బలం



**జనసైన్యం సిటి**

పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ మహా అభియాన్ కరీంనగర్ జిల్లా శిక్షణ తరగతులు శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా.ప్రారంభమయ్యాయిశిక్షణ తరగతులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గ్యాలరీ నీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , రాష్ట్ర , జిల్లా ముఖ్యనేతలతో కలిసి ప్రారంభించారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి రామచంద్రరావు మాట్లాడుతూ ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా గడ్డ నుంచి ఎంతోమంది కార్యకర్తలు నాయకులు భారతీయ జనతా పార్టీని నిలబెట్టడానికి కృషి చేశారని తెలిపారు. కరీంనగర్ బిజెపి శ్రేణులు పార్టీ కోసం చేస్తున్న పోరాట ప్రతిమ ఎంతో గొప్పదని , ఇక్కడి నాయకత్వ పటిమ కారణంగానే రాష్ట్రంలో ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ ను కైవసం చేసుకోవడం శుభ పరిణామన్నారు.. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సూచించిన "ఏకాత్మ మానవ వాదం" సిద్ధాంతం ప్రాతిపదికన ఏర్పడిన రాజకీయ పార్టీ అని, సిద్ధాంతమే బిజెపి బలమన్నారు. దేశమే మొదటి ప్రాధాన్యం, తర్వాత పార్టీ, చివరన వ్యక్తిగతం అనే భావనతో బిజెపి కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం తత్వం నుండే అంత్యోదయ భావన ఉద్భవించిందన్నారు. సమాజంలో అందరికంటే వెనుకబడిన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ముఖ్య ఉద్దేశాన్ని సిద్ధాంత రూపంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్టీకి అందించారన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని , భావజాలాన్ని ప్రజల్లోకి తీసుక వెళ్లడంలో ఎందరో కార్యకర్తల కఠోర శ్రమ ఉందని, ప్రాణాలు సైతం త్యాగం చేసి పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చారన్నారు. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త పార్టీ సిద్ధాంతాన్ని , భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రధానంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి చరిత్ర సృష్టించిందన్నారు. బెంగాల్ ప్రజలు బిజెపికి చారిత్రక విజయాన్ని అందించారని , ఈ విజయం బెంగాల్ గడ్డపైన పురుడుబోసుకున్న జనసంఘ్ వ్యవస్థాపకులు శామా ప్రసాద్ ముఖర్జీకి ఇది నిజమైన ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పరిపాలన తీరు పట్ల ప్రజలు విసిగిపోయారని, దేశం దేశవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి మోదీ ప్రభంజనం కొనసాగుతుందని , మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా ఎన్డీఏ పాలనే కొనసాగుతుందన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ నినాదంతో, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. 12 ఏళ్లలో దేశం రూపురేఖల్ని ప్రధాని మోదీ మార్చేశారని , నేడు భారత దేశం ప్రపంచంతో అన్ని విషయాలలో పోటీ పడుతూ వరల్డ్ లోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలపై ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. యుద్ధ కారణంగా అన్ని దేశాల్లో ప్రపంచవ్యాప్తంగా 20 నుండి 80 శాతం ధరల పెరుగుదల ఉంటే , మూడు శాతం మాత్రమే భారత్లో ధరల పెంపుదల జరిగిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ రంగం బాగుపడింది లేదని ఘాటుగా విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ముఖ్యంగా హామీలు,6 గ్యారెంటీలకు మంగళం పాడిందన్నారు. పనిచేసిన వారికి ఒకటో తారీకు జీతాలు ఇవ్వడం పరిపాటి అయినప్పటికీ , దీనిపై క్యాబినెట్లో చర్చ చేసి మరి ఒకటో తారీకు జీతాలు ఇస్తామని ప్రకటించి గొప్పగా చెప్పుకోవడానికి కాంగ్రెస్కు సిగ్గుండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ పాలన ప్రజలందరికీ అర్థమైందని , ఆ రెండు పార్టీలకు తెలంగాణలో భవిష్యత్తు లేదని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం వివిధ కాలాంశాలపై బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారు ప్రభాకర్ రెడ్డి , దేవకి వాసు దేవా రావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమలు మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో బిజెపి నేతలు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ,

బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , వివిధ విభాగాల ప్రముక్ లు, ప్రబంధక్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు రహిత సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలి

**జనసైన్యం సిటి**




ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో ముందస్తు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి గారి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి పాల్గొని శిక్షణ పొందుతున్న యువతీ, యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ధూమపానం చేసే వారితో పాటు వారి చుట్టుపక్కల ఉన్నవారు కూడా ప్యాసివ్ స్మోకింగ్ వల్ల ప్రమాదానికి గురవుతున్నారని పేర్కొన్నారు. కోట్పా (COTPA) చట్టం - 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం, విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తుల విక్రయం నేరమని వివరించారు. యువత తమ ఆరోగ్యం, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ డైరెక్టర్ డా. యం. రవికుమార్, రిసోర్స్ పర్సన్ లు ఏ. సంతోష్ కుమార్, గజ్జెల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పొగాకు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పాల్గొన్న యువత ప్రతిజ్ఞ చేశారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

**జనసైన్యం సిటి**



పొగాకుకు దూరంగా ఉండండి ఆరోగ్యాన్ని ,ఆర్థిక భద్రతను కాపాడుకోండి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. రేపు 31వ తారీకు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తేదీ 30/05/2026, శనివారము నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కరీంనగర్ కార్యాలయం ఆవరణంలో డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం ప్రపంచ వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తిలైన సిగరెట్ , బీడీ ,తంబాకు ,గుట్కా, కైనీ, జర్ద తదితర ఉత్పత్తులను వినియోగించడం ద్వారా నోరు, గొంతు, ఊపిరితిత్తులు, ఆహార నాళం తదితర అవయవాలకు క్యాన్సర్ సోకుతుందని, గుండెపోటు, అధిక రక్తపోటు, పక్షవాతము, మధుమేహము తదితర అనారోగ్య సమస్యలకు గురవుతారు. చిన్న వయసులో సరదాగా మొదలవుతున్న అలవాటు క్రమంగా వ్యసనంగా మారుతుంది. యువత భవితను దహించి వేస్తుంది. దానివల్ల మానసిక శారీర ఆరోగ్య సమస్యలను వారిని చుట్టముడుతున్నాయి. కావున వైద్య సిబ్బంది ముఖ్యంగా పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. పొగాకు మరియు ఇతర ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం 18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తుల అమ్మకూడదని, విద్యాసంస్థల 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని, బహిరంగ ప్రదేశాలైన బస్టాండు, వ్యాపార సముదాయాలు, సినిమా థియేటర్లు వంటి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానము చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విప్లవ శ్రీ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ సుధా అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ,డాక్టర్ ఉమాశ్రీ పిఓడిటిటి, డాక్టర్ రవీందర్ రెడ్డి ఇుజూ, డాక్టర్ సన,డాక్టర్ సాజిద డిఐఓ,శ్రీనివాస్ డెమో,రాజగోపాల్ ఏవో కైక హెల్త్ ఎడ్యుకేటర్, పోచయ్య చీజణ కోఆర్డినేటర్, స్వామి ఇువీ, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.